AUM SRI SAI RAM

**Sri Sathya Sai Seva Organisations**
**Andhra Pradesh**

సర్క్యులర్ సంఖ్య 33/SP/AP                                    తే11.11.2022ది

<u>రాష్ట్ర/జిల్లా/సమితి పదాధికారులతో సమావేశం - నవంబర్ 2022</u>

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో తే**10.11.2022**ది రాత్రి గం.**7:00** నుండి గం. **8.30** వరకు గూగుల్ మీట్ ద్వారా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆర్. లక్ష్మణ రావు గారు అందరు రాష్ట్ర/జిల్లా/సమితి పదాధికారులతో నిర్వహించిన సమావేశ సారాంశములోని ముఖ్య అంశములు.

**1.**<u>సాయి కనెక్ట్</u> : ప్రతి భారతదేశ పౌరునికి ఆధార్ ID నంబరు మాదిరిగానే సత్యసాయి సంస్థలలోని అందరు కార్యకర్తలకు/సభ్యులకు సాయికనెక్ట్ ID నంబరు తప్పనిసరి. కావున, ఇంకనూ రిజిస్ట్రేషన్ చేసుకోనని సంస్థసభ్యులందరూ అతిత్వరగా సాయికనెక్ట్ app లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి. **IT-** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని , ట్రాన్స్ఫర్మేషన్ టెక్నాలజీ గా మనం ఉపయోగించుకోవాలి. మన సంస్థ చేస్తున్న కార్యక్రమాలను వివిధ మీడియాలయిన వాట్సాప్ ,ట్విట్టర్ , యూట్యూబ్ , మెయిల్స్ , పేస్ బుక్.... ఇలా అన్నింటి ద్వారా చేరువ చేయాలి. రాష్ట్ర website: **ssssoap.org** లో upload చేయాలి. ప్రతీ జిల్లా **IT** కోర్డినేటర్స్ అన్నిటిలో అభివృద్ధికావలి.సమితి స్థాయి **IT** కోర్డినేటర్స్ ను ఏర్పాటు చేయాలి.

**2.**<u>వ్యాసరచనపోటీలు</u> : రాష్ట్ర స్థాయి నిర్వహించిన వ్యాసరచన పోటీల సమాధానపత్రాలు పుట్టపర్తి లో స్వామి విద్యాసంస్థల ఫాకల్టీ చే మూల్యాకనం చేయించి ఫలితాలు నవంబర్ **6**వ తేదీన ప్రకటించడం జరిగినది. విజేతల వివరాలు స్టేట్/జిల్లా గ్రూపులద్వారా అందరికీ తెలియజేయడమైనది. భగవాన్ జన్మదినోత్సవం నాడు సాయికుల్వంత్ లో **6** గురు విజేతలకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయడం జరుగుతుంది. అలాగే ద్వితీయ స్థానం పొందిన వారికి సిల్వర్ మెడల్స్, తృతీయస్థానం పొందిన వారికి బ్రాంజ్ మెడల్స్ నిర్ణయించడమైంది వారి జిల్లాలకు కొరియర్ ద్వారా పంపబడతాయి. జిల్లాస్థాయిలో నిర్వహించుకునే వేడుకల్లో వారికీ ఇవి ప్రదానం చేయవలసి ఉంటుంది.

**3.** <u>స్కూల్ బాలవికాస్</u> : స్వామివారి జన్మదినోత్సవ వేడుకలు అనంతరం, పాఠశాల స్థాయిలో స్కూల్ టీచర్స్ ని కలసి వారిచే స్కూల్ బాలవికాస్ నిర్వహించేలా ప్రోత్సహించాలి.

**4.** <u>పిడికెడు బియ్యం</u>: ఇంతకుముందు అనేకసార్లు మనం **COD** లో భాగంగా పిడికెడు బియ్యం పొదుపు తప్పనిసరిగా ప్రతీఒక్కరూ వారివారి ఇళ్లలో కార్యరూపంలో పాఠించాలి.

**5.** మహిళాదినోత్సవం : ప్రతీమాసం **19**వ తేదీన మనం నిర్వహించుకునే మహిళా దినోత్సవం సందర్బంగా సంస్థలో "పెద్దవయసు మహిళలు, సమితికి రాలేకపోతున్న వృద్ధమహిళలను గుర్తించి , సమితికి తీసుకుని వచ్చి" వారిని పిలిచి గౌరవించుకోవాలి.

**6.**యువతకు సాధనా శిబిరం : రాష్ట్రంలో అన్ని సమితిల యూత్ సమన్వయకర్తలు మాసానికి ఒక్కసారి అయినా సమితి/జిల్లా స్థాయి " సాధనా శిబిరం" నిర్వహించుకుని యువత అంతా తప్పక పాల్గొనేట్లు వారిని ప్రోత్సాహించాలి.

**7.**గ్రామసేవలు : ప్రతీ సమితి సభ్యులు అందరూ ఎంపికచేసికున్న దత్తత గ్రామాల్లో సేవలు/భజనలు/సత్సంగాలు ఏర్పాటు చేసికోవాలి.

**8.** స్వామి వారి జన్మదినోత్సవ వేడుకలు - నవంబర్ 23 : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి జన్మదినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకోవాలి. ప్రతీ సాయిభక్తుని ఇంటిలోనూ అఖండ జ్యోతిని వెలిగించుకోవాలి. ఇంటిముందు అందమైన స్వామివారి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసికొనవచ్చును. ఇరుగు పొరుగు వారికి స్వామి ప్రసాదం అందచేయాలి.

**9**. స్వామి వారి జన్మదినోత్సవ వేడుకలు నవంబర్ **18** నుండి నవంబరు **23**వ తేదీ వరకు: పాంప్లెట్ లో "భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 97 వ జన్మ దినోత్సవ వేడుకలు" అని వ్రాయాలి. పాంప్లెట్ లో Advertisements ఉండరాదు.

**18.11.2022**(శుక్ర వారం) **:** రధోత్సవం/ పల్లకి ఉత్సవం/ భజన తో పాటు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం.

**19-11-2022**(శనివారం) **:** మహిళాదినోత్సవం-మహిళా సత్సంగాలు, నూతన మహిళా భజనమండలిలు ఏర్పాటు ,మహిళా సేవాకార్యక్రమాలు

**20-11-2022**(ఆదివారం) : యువజన దినోత్సవం మరియూ దత్తత గ్రామసేవలు.

**21-11-2022**(సోమవారం)**:**బాలవికాస్ దినోత్సవం.- బాలవికాస్ పిల్లలచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు.

**22-11-2022**(మంగళవారం)**:** సేవాదినోత్సవం-గ్రామసేవలు, మెడికల్ సేవలు, రక్తదానం, వస్త్ర పంపిణీ........

**23-11-2022**(బుధవారం)**:** భగవాన్ శ్రీసత్యసాయి బాబావారి జన్మ దినోత్సవ వేడుకలు

* భక్తి శ్రద్ధలతో మరియు అనుకూలతను బట్టి వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు.

**10.** ప్రశాంతి నిలయం లో సాయికుల్వంత్ హాల్ లో సత్యనారాయణవ్రతం : స్వామివారి 97వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా, నవంబర్ **18**వ తేదీన "సామూహిక సత్యనారాయణవ్రతాలు" ఉదయం **8.00am** నుండీ జరుగుతాయి. దంపతులు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయించుకుని పాల్గొనవచ్చు. ఈ వ్రతం రిజిస్ట్రేషన్ వివరాలు అందరికీ గ్రూపుల్లో పంపడమైనది.

**11.** స్వామివారి **97**వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు రెండుపూటలా ఉచిత భోజనం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల ఆధ్వర్యంలో అందించబడతాయి.

**12.**సంస్థలో ముఖ్య విభాగాలు**:**మనం పనిచేయాలంటే చేతికి వ్రేళ్ళు ఎంతముఖ్యమో అలాగే మన సంస్థ లో వివిధ విభాగాలను మనచేతి తో పోల్చుకుంటే **1)** బొటన వ్రేలు-సమితి

**2)**చూపుడు వ్రేలు-మహిళా విభాగం **3)**మధ్య వ్రేలు-సేవా విభాగం

4)ఉంగరం వ్రేలు-బాలవికాస్ 5)చిటికెన వ్రేలు-భజన

**13.** ప్రశాంతి నిలయ సేవలు :మొదటి బ్యాచ్ : నవంబర్ **14- 25**,

రెండవ బ్యాచ్: నవంబర్ **21-30**: ప్రత్యేక బ్యాచ్: నవంబర్**16-25**

**14.** ప్రశాంతి సేవలకు వచ్చే సేవాదళ్ సభ్యులలో చిన్నపిల్లలు , ప్రెగ్నెంట్ లేడీస్ , కంటిచూపు సరిగా లేని వారు, వయోవృద్ధులు , అనారోగ్యంతో ఉన్నవారు లేకుండా సమితి జిల్లా సమన్వయకర్తలు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి.

**15.** మాస్టర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం- గ్రూమింగ్ ఫర్ ఎక్సలెన్స్: శ్రీ సత్యసాయి హయ్యర్ లెర్నింగ్ & శ్రీ సత్యసాయిఎడ్యుకేషన్ హ్యూమన్ వాల్యూస్ సంయుక్తంగా పూర్వవిద్యార్థులు మరియూ ఫ్యాకల్టీ చేత , **16-17** సంవత్సరాల వయసుగల **10+2** విద్యార్థులకు ఈ కార్యక్రమం రూపొందించారు.సుమారు **6200** మంది సౌత్ ఇండియా నుండీ ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. **360** మంది మాస్టర్ ట్రైనర్స్ కు ప్రశాంతినిలయంలో రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహింపబడింది. అయితే ఈ కోర్సు లో "బాలవికాస్ విద్యార్థులు, ఫ్యాకల్టీ" ని అనుమతించలేదు.

పై సమావేశములో సుమారు 500 మంది అన్ని స్థాయిలలో పదాధికారులు పాల్గొన్నారు.

--------జై సాయిరాం------

సదా శ్రీసత్యసాయి భగవానుని సేవలో

(ఆర్. లక్ష్మణరావు)

రాష్ట్రాధ్యక్షులు

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఆంధ్రప్రదేశ్.

**R Lakshmana Rao** - State President, SSSSO AP

9440168606 Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001. sp.ap@sssoindia.org rlaxmanarao@rediffmail.com